ఆన్‌లైన్ రసీదు ఉంటేనే వేములవాడలో అద్దె గది

వేములవాడ, ఫిబ్రవరి 7: ఆన్‌లైన్ రసీదు చూపితేనే వేములవాడ రాజన్న ఆలయ సముదాయాల్లో భక్తులకు అద్దె గది కేటాయిస్తారు. అక్రమాలకు చెక్ పెట్టేందుకే ఈ విధానాన్ని అమల్లోకి తెచ్చారు. ఇక ఏ వసతి సముదాయంలో ఎన్ని గదులు ఖాళీగా ఉన్నాయి? ఎప్పుడు ఖాళీ అవుతాయో పూర్తి సమాచారం ఆన్‌లైన్‌లో ఉంచుతామని ఈవో కృష్ణప్రసాద్ వెల్లడించారు.

455 గదులు మాత్రమే అందుబాటులో..

రాజన్న సన్నిధికి వచ్చే భక్తుల సౌకర్యార్థం నందీశ్వర, లక్ష్మీ గణపతి, పార్వతీపురం, భీమేశ్వర సదన్, అమ్మవారి కాంప్లెక్స్ సముదాయాల్లో 455 గదులు మాత్రమే ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయి. అమ్మవారి కాంప్లెక్స్‌లోని పైఅంతస్తులో వీటీడీఏ కార్యాలయాన్ని ఏర్పాటు చేయగా అక్కడ కేవలం 4 గదులు మాత్రమే భక్తులకు ఇవ్వనున్నారు. పార్వతీపురం వసతి సమ్ముదాయాల్లోనూ పోలీస్, ఇతర కార్యాలయాలకు 18 వసతి గదులు కేటాయించారు. ఇక శంకరపురం, శివపురం ధర్మశాలలు పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నాయి. భక్తులకు విచారణ కార్యాలయం ద్వారానే వసతి గదులు కేటాయిస్తారు. రసీదులో ఖాళీ చేయాల్సిన సమయాన్ని పొందుపరుస్తారు. రూములు కావాల్సిన వారు తప్పనిసరిగా ఎంక్వయిరీ కౌంటర్‌కు వచ్చి రసీదును చూపాల్సి ఉంటుంది. భీమేశ్వర సదన్, పార్వతీపురం కోసం వచ్చే భక్తులకు విచారణ కార్యాలయం దూరంగా ఉన్నందున ఈ రెండింటికీ ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయనున్నారు.

టీయాప్ ద్వారా ముందస్తు బుకింగ్

రాజన్న సన్నధికి వచ్చే భక్తులు వసతి గదులను ముందస్తుగా ఆన్‌లైన్ ద్వారా రిజర్వ్ చేసుకునే అవకాశం కల్పిస్తున్నారు. టీయాప్ ఫోలియో యాప్, మీసేవ ద్వారా రాజన్న సన్నిధిలో వసతి గది, స్వామి వారి ఆర్జిత సేవలకు సంబంధించిన పూజల టికెట్లను కూడా ముందస్తుగా బుకింగ్ చేసుకునే అవకాశం కల్పించారు. అయితే కనీసం నాలుగు రోజుల ముందు బుక్ చేసుకోవాలని అధికారులు పేర్కొన్నారు.

బీజేపీకి బాబుమోహన్ గుడ్‌బై

- **కిషన్‌రెడ్డి, ఎంపీ లక్ష్మణ్ వైఖరి వల్లే రాజీనామా**
- **వరంగల్ నుంచి స్వతంత్రంగా పోటీ చేస్తా**
- **మాజీ మంత్రి, సినీనటుడు బాబుమోహన్ వెల్లడి**

ఖైరతాబాద్, ఫిబ్రవరి 7: మాజీ మంత్రి, సినీ నటుడు బాబు మోహన్ బీజేపీకి గుడ్‌బై చెప్పారు. రాజీనామా లేఖను పార్టీ అధిష్ఠానానికి పంపుతున్నట్టు వెల్లడించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన ఆందోల్ నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. వరంగల్ ఎంపీ టికెట్ ఆశించగా, అధిష్ఠానం ఒప్పుకోలేదు. ఈ నేపథ్యంలో ఆయన పార్టీని వీడుతున్నట్టు ప్రకటించారు. బుధవారం ఆయన సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో మీడియాతో మాట్లాడుతూ.. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీ లక్ష్మణ్ వైఖరి కారణంగానే తాను పార్టీని వీడుతున్నట్టు ప్రకటించారు. 'ఆ నేతకు మూడు పదవులెందుకు.. గాడిదలు కాయడానికా?' అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. పార్టీలో వ్యవహారం అస్తవ్యస్తంగా ఉన్నదని, కొందరు పెద్దలు తనకు వ్యతిరేకంగా గ్రూపులు తయారుచేసి, విమర్శలు, ట్రోల్ చేయిస్తున్నారని మండిపడ్డారు. వరంగల్ జిల్లాలో పుట్టిన తనకు అక్కడి ప్రజలతో విడదీయరాని బంధం ఉన్నదని, అవసరమైతే వరంగల్ నుంచి ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తానని స్పష్టం చేశారు.



భారత రాజపత్రం
అసాధారణం
భాగం-II, సెక్షన్ 3, సబ్-సెక్షన్ (ii)
భారత ప్రభుత్వం
రాష్ట్ర రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ
న్యూఢిల్లీ, జూన్ 28, 2023

NOTIFICATION

S.O. 2824(E) —రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖలో భారత ప్రభుత్వం యొక్క నోటిఫికేషన్ ద్వారా, 2951 (E) తేదీ 30.06.2022, భారత గెజెట్, అసాధారణం, పార్ట్ II, సెక్షన్ 3, సబ్-సెక్షన్ (ii) లో ప్రచురించబడింది, జాతీయ రహదారుల చట్టం, 1956 (48 ఆఫ్ 1956)లోని సెక్షన్ 3A యొక్క సబ్-సెక్షన్ (1) కింద జారీ చేయబడింది (ఇకపై ఈ చట్టంగా సూచించబడుతుంది), కేంద్ర ప్రభుత్వం స్వాధీనం చేయబడిన ఉద్దేశ్యాన్ని ప్రకటించింది. కల్వింగ్ (ఇన్వరింధరంగేందు వరిదిన భూమల లీస్ మొదలైనవి), నిర్వహణ, నిర్వహణ మరియు NH-353C యొక్క అభివృద్ధి కోసం పేర్కొన్న నోటిఫికేషన్‌లో జతచేయబడిన షెడ్యూల్‌లో పేర్కొన్న భూమి. 8.00 నుండి 8.మీ. 26.00 సిరోంచ-మహదేవపూర్ సెక్షన్ తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్ జిల్లాలో (మహబూబాబాద్ అధికారి, భూపాలపల్లి) 21.07.2022 నాటి "ది హిందూ" ఆంగ్ల భాషలో మరియు "నమస్తే తెలంగాణ" తెలుగు భాషలో ప్రచురించబడిన నోటిఫికేషన్ యొక్క పాక్షిక మార్పు; పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 3A సబ్-సెక్షన్ (8) కింద;

మరియు అభ్యంతరాలు స్వీకరించబడినప్పుడు మరియు వాటిని సమర్థ అధికారి పరిగణించిన మరియు అనుమతించలేదు;

అందువలన, పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 3Dలోని సబ్-సెక్షన్ (1) ప్రకారం, సమర్థ అధికారం తన నివేదికను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించింది;

అందువలన, కాబట్టి, సమర్థ అధికారం యొక్క పేర్కొన్న నివేదికను స్వీకరించిన తర్వాత మరియు ఈ చట్టంలోని సెక్షన్ 3D యొక్క సబ్-సెక్షన్ (1) ద్వారా అందించబడిన అధికారాలను ఉపయోగించడం ద్వారా, కేంద్ర ప్రభుత్వం ఈ షెడ్యూల్‌లో పేర్కొన్న భూమిని ఇందుమూలంగా ప్రకటిస్తుంది. పైన పేర్కొన్న ప్రయోజనం కోసం కొనుగోలు చేయాలి;

అంతేకాక, ఈ చట్టంలోని సెక్షన్ 3Eలోని సబ్-సెక్షన్ (2) ప్రకారం, అధికారిక గెజెట్‌లో ఈ నోటిఫికేషన్‌ను ప్రచురించిన తర్వాత, ఈ షెడ్యూల్‌లో పేర్కొన్న భూమి పూర్తిగా కేంద్ర ప్రభుత్వంలో ఉంటుందని కేంద్ర ప్రభుత్వం ఇందుమూలంగా ప్రకటించింది, , అన్ని భారాల నుండి విముక్తం.

షెడ్యూల్

తెలంగాణ రాష్ట్రం భూపాలపల్లి జిల్లాలోని కి.మీ. 8.00 నుండి కి.మీ. 26.00 (కిలోమీటర్ అధికారి, భూపాలపల్లి) సిరోంచ-మహదేవపూర్ సెక్షన్‌లో ఉన్న భూమిలో NH-353C వరదలో నిర్మాణంతో లేదా లేకుండా నీటిని నిలుపుకోవాల్సిన భూమి యొక్క సంక్షిప్త వివరణ.

రాష్ట్రం : తెలంగాణ — జిల్లా : భూపాలపల్లి

క్రమ సం.	సర్వే నెంబర్ / సబ్ డివిజన్ నెంబర్	భూమి రకం	భూమి స్వభావం	విస్తీర్ణం హెక్టార్లలో	భూమి యజమాని పేరు/ఆక్రమించిన వ్యక్తి
తాలూకా : మహదేవపూర్					గ్రామం : కాళేశ్వరం
1	119/1	ప్రైవేట్ (అన్‌క్లాస్డ్ భూమి (లంచ్ పట్టా)	పొడి (వ్యవసాయ భూమి)	0.3541125	మేకల సమ్మయ్య 119/1
2	119/1	ప్రైవేట్ (అన్‌క్లాస్డ్ భూమి (లంచ్ పట్టా)	పొడి (వ్యవసాయ భూమి)	0.2731725	ప్రభుత్వ రోడ్డు 119/1
3	119/1	ప్రైవేట్ (అన్‌క్లాస్డ్ భూమి (లంచ్ పట్టా)	పొడి (వ్యవసాయ భూమి)	0.0303525	ప్రభుత్వ రోడ్డు 119/1
4	119/1	ప్రైవేట్ (అన్‌క్లాస్డ్ భూమి	పొడి (వ్యవసాయ భూమి)	0.1487038	అనవ సమ్మయ్య, కొంక్ర రాజు, లింగాల ప్రేమలత, లింగాల జాకోబు 119/1
5	119/12	ప్రైవేట్ (అన్‌క్లాస్డ్ భూమి (లంచ్ పట్టా)	పొడి (వ్యవసాయ భూమి)	0.0708225	బంధెల రాజాలు తండ్రి రాములు 119/12
6	119/23	ప్రైవేట్ (అన్‌క్లాస్డ్ భూమి (లంచ్ పట్టా)	పొడి (వ్యవసాయ భూమి)	0.0325	బంధెల సుత్తయ్య తండ్రి పోరం 119/23
7	119/24	ప్రైవేట్ (అన్‌క్లాస్డ్ భూమి (లంచ్ పట్టా)	పొడి (వ్యవసాయ భూమి)	0.125239	కొండ రాజన్న తండ్రి సమ్మయ్య 119/24
8	120/2	ప్రైవేట్ (అన్‌క్లాస్డ్ భూమి	పొడి (వ్యవసాయ భూమి)	0.16197	మడుపాక పెద్దపోలు తండ్రి సమ్మయ్య, తిరుపతి బత్తులపల్లి మల్లయ్య రాజన్న తండ్రి పెద్దపోలు 120/2
9	127/1	ప్రైవేట్ (పట్టా)	పొడి (వ్యవసాయ భూమి)	0.028384	ఎలుమయ్య పాలయ్య తండ్రి కిష్టయ్య 127/1
10	129/41	ప్రైవేట్ (అన్‌క్లాస్డ్ భూమి (లంచ్ పట్టా)	పొడి (వ్యవసాయ భూమి)	0.001218	మడిపాక రాజయ్య తండ్రి మల్లయ్య రాములు 129/41
11	129/42	ప్రైవేట్ (అన్‌క్లాస్డ్ భూమి (లంచ్ పట్టా)	పొడి (వ్యవసాయ భూమి)	0.00245	పేర్ల బాబు తండ్రి పైరయ్య 129/42
12	129/46	ప్రైవేట్ (అన్‌క్లాస్డ్ భూమి (లంచ్ పట్టా)	పొడి (వ్యవసాయ భూమి)	0.101175	చేతారి పెంటయ్య 129/46
13	129/7	ప్రైవేట్ (అన్‌క్లాస్డ్ భూమి (లంచ్ పట్టా)	పొడి (వ్యవసాయ భూమి)	0.038025	పెద్దపురెడ్డి రాజయ్య తండ్రి పెద్దయ్య 129/7
14	132	ప్రైవేట్ (పట్టా)	పొడి (వ్యవసాయ భూమి)	0.153906	బంధెల శ్రీనివాసు తండ్రి చిన్న పోచం 132
గ్రామం : తొగుపల్లి					
15	11	ప్రైవేట్ (పట్టా)	పొడి (వ్యవసాయ భూమి)	0.596381	పెద్దపురెడ్డి అశోక్ రెడ్డి తండ్రి పెద్దయ్య, తోట పెద్దయ్య తండ్రి బాపయ్య, ఎరుకల అనిల్ కుమార్ తండ్రి వెంకటయ్య, తోట బుచ్చిబాబు తండ్రి పెద్దయ్య, గడిపాక జ్యోతిలత భర్త బక్కయ్య, దూదిగు జంగిలి తండ్రి నర్సయ్య, పెద్దపురెడ్డి శ్రీలత భర్త అనిల్ రెడ్డి
16	9	ప్రైవేట్ (పట్టా)	పొడి (వ్యవసాయ భూమి)	0.117718	పెద్దపురెడ్డి లచ్చిరెడ్డి తండ్రి సుబ్బారెడ్డి, పెద్దపురెడ్డి సుశీల భర్త రమేందర్ రెడ్డి, పెద్దపురెడ్డి అమిత భర్త అనంతరెడ్డి, పెద్దపురెడ్డి శిరీషత రెడ్డి తండ్రి బాపారెడ్డి, పెద్దపురెడ్డి లావణ్య తండ్రి సుబ్బారెడ్డి, పెద్దపురెడ్డి బాపారెడ్డి తండ్రి సుబ్బారెడ్డి, పెద్దపురెడ్డి రాజయ్య తండ్రి పెద్దయ్య
			మొత్తం	2.2060088	

[F. No. G/188/2022, Dt: 21-01-2022/3D]
అతుల్ జైన్, డిప్యూటీ సెక్రటరీ

బీసీలకు 20 వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలి

- **42 శాతం రిజర్వేషన్ కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి**
- **అసెంబ్లీలో పూలే విగ్రహం ఏర్పాటు చేయాలి**
- **12న ఇందిరాపార్కు వద్ద మహాధర్నా**
- **యునైటెడ్ పూలే ఫ్రంట్ రౌండ్‌టేబుల్ సమావేశంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**

వికారాబాద్‌లో రౌండ్‌టేబుల్ సమావేశంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత. చిత్రంలో యునైటెడ్ పూలే ఫ్రంట్ కన్వీనర్ గట్టు రామచంద్రరావు తదితరులు

వికారాబాద్, ఫిబ్రవరి 7(నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని, బీసీలకు ప్రత్యేకంగా బడ్జెట్‌లో ఏటా రూ.20 వేల కోట్లను కేటాయించాలని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. బీసీ హక్కుల సాధనకు యునైటెడ్ పూలే ఫ్రంట్ ఆధ్వర్యంలో బుధవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని నర్సింగ్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో కవిత ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తే రాష్ట్ర వ్యాప్తంగా 23,973 మంది బీసీలు సర్పంచులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, జడ్పీటీసీలు అవుతారని ఆమె పేర్కొన్నారు.

బీసీల్లో ఎన్ని కులాలున్నాయనేది స్పష్టత లేదని, పులులు, పిట్టలు, నెమళ్లను లెక్కపెడుతున్నా, మనుషులను లెక్కపెట్టడం లేదని, తక్షణమే బీసీ కులగణన ప్రక్రియను చేపట్టాలని డిమాండ్ చేశారు. మహాత్మాజ్యోతిరావు పూలే విగ్రహాన్ని అసెంబ్లీ ఆవరణలో ఏర్పాటు చేయాలని, ఈ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో పూలే విగ్రహం ఏర్పాటు విషయాన్ని ప్రభుత్వం ప్రకటించాలని కోరారు. ఏప్రిల్ 11న జ్యోతిరావు పూలే 111వ జయంతి ఉన్నందున ఆలోగా ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ మేరకు ఈనెల 12న ఇందిరా పార్కు వద్ద మహాధర్నా చేపడుతున్నామని, దేశవ్యాప్తంగా ఉన్న ప్రతి బీసీ బిడ్డ తరలిరావాలని కవిత పిలుపునిచ్చారు. 2018 నుంచి ఇప్పటివరకు యూపీఎస్సీ పరీక్షలో 4,365 మంది పాసవగా, వీరిలో ఎస్సీ, ఎస్టీ, బీసీలు కేవలం 1,195 మంది మాత్రమే ఎంపియ్యారని, ఓబీసీలకు 27 శాతం రిజర్వేషన్ ఉన్నా కేవలం 15.5 శాతం మందిని మాత్రమే ఎంపిక చేశారని తెలిపారు. ఎస్సీలు 5 శాతం, ఎస్టీలు 3 శాతం మాత్రమే ఎంపికయ్యారని పేర్కొన్నారు. వెనుకబడిన వర్గాల వారు కోల్పోతున్న రిజర్వేషన్లపై ఎవరూ మాట్లాడనందునే బీసీ మేధావులు ఈ అంశంపై గళమెత్తాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన రూ.26 లక్షల కోట్ల బడ్జెట్‌లో బీసీలకు కేవలం రూ.5 వేల కోట్లను మాత్రమే కేటాయించిందని ఆమె దుయ్యబట్టారు. ఈ సమావేశంలో యునైటెడ్ పూలే ఫ్రంట్ కన్వీనర్ గట్టు రామచంద్రరావు, బీసీ నాయకులు బొల్ల శివకుమార్, దత్తాత్రేయ, తాడూరి శ్రీనివాస్, యునైటెడ్ పూలే ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు నాగేందర్‌గౌడ్, జడ్పీ వైస్ చైర్మెన్ బీ విజయ్‌కుమార్‌తోపాటు 40 బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో డ్రోన్ పోర్టు

- **డ్రోన్ పైలెట్లకు అధునాతన శిక్షణ**
- **ఎన్ఆర్ఎస్సీతో ఏవియేషన్ అకాడమీ ఒప్పందం**
- **సీఎం రేవంత్‌తో ఇస్రో చైర్మన్ భేటీ**

సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి వెంకట్‌రెడ్డి, ఇస్రో చైర్మన్ ఎస్ సోమనాథ్ సమక్షంలో ఎంవోయూ మార్చుకుంటున్న తెలంగాణ ఏవియేషన్ అకాడమీ సీఈవో ఎస్ఎన్‌రెడ్డి, ఎన్ఆర్ఎస్సీ డైరెక్టర్ ప్రకాశ్ హన్

హైదరాబాద్, ఫిబ్రవరి 7 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్ పరిసరాల్లో డ్రోన్ పోర్టు ఏర్పాటుకు 20 ఎకరాలు కేటాయించాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. డ్రోన్ పైలెట్లకు శిక్షణ ఇచ్చేందుకు స్థలం కేటాయించాలని ఏవియేషన్ అకాడమీ అధికారులు విజ్ఞప్తి చేయడంతో ఆయన ఈ ఆదేశాలు జారీచేశారు. డ్రోన్ పైలెట్లకు అధునాతన శిక్షణ ఇచ్చేందుకు తెలంగాణ స్టేట్ ఏవియేషన్ అకాడమీ భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో)కు చెందిన నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ (ఎన్ఆర్ఎస్సీ)తో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నది. బుధవారం సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి, ఆర్అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఇస్రో చైర్మన్ ఎస్ సోమనాథ్ సమక్షంలో తెలంగాణ ఏవియేషన్ అకాడమీ సీఈవో ఎస్ఎన్‌రెడ్డి, ఎన్ఆర్ఎస్సీ డైరెక్టర్ ప్రకాశ్ హన్ ఈ ఎంవోయూపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందంలో భాగంగా డాటా అనాలసిస్, డాటా ప్రాసెసింగ్, మ్యాపింగ్‌పై ఎన్ఆర్ఎస్సీ శాస్త్రవేత్తలకు, అకాడమీలో శిక్షణ పొందుతున్న డ్రోన్ పైలెట్లకు 15 రోజుల శిక్షణ కోర్సులు నిర్వహిస్తారు. ప్రస్తుతం అన్ని రంగాల్లో డ్రోన్ల వినియోగం పెరిగిందని, పొలాల్లో ఎరువులు, పురుగు మందులను చల్లేందుకు రైతులు డ్రోన్లను వినియోగిస్తున్నందున ఉన్నత స్థాయి నుంచి తాసిల్దార్ స్థాయి ప్రభుత్వ అధికారులకు కూడా డ్రోన్లపై అవగాహన కల్పించేందుకు శిక్షణ ఇవ్వాలని సీఎం సూచించారు. ఇస్రో చైర్మన్ సోమనాథ్ మాట్లాడుతూ.. దేశంలోనే వినూత్నంగా తెలంగాణ ప్రభుత్వం డ్రోన్ పైలట్లకు శిక్షణ కోర్సు నిర్వహిస్తున్నదన్నారు. దేశంలో 12 సార్లు బెస్ట్ ఏవియేషన్ అవార్డును అందుకున్న తెలంగాణ ఏవియేషన్ అకాడమీ సేవలను ఆయన ప్రశంసించారు. ప్రస్తుతం డ్రోన్ పైలెట్లకు ఎయిర్‌పోర్టులోనే శిక్షణ ఇస్తున్నామని, అక్కడ రద్దీ పెరిగినందున హైదరాబాద్ పరిసరాల్లో ప్రత్యేకంగా స్థలం కేటాయించాలని ఏవియేషన్ అకాడమీ అధికారులు కోరారు. పైలెట్ల శిక్షణతోపాటు డ్రోన్ల తయారీ కంపెనీలు తమ ట్రయల్స్ నిర్వహించుకునేందుకు డ్రోన్ పోర్టు ఉపయోగపడుతుందని తెలిపారు. దీనిపై సీఎం రేవంత్‌రెడ్డి స్పందిస్తూ.. డ్రోన్ పోర్టుకు అవసరమైన 20 ఎకరాలను ఫార్మాసిటీ వైపు అన్వేషించాలని, ఏవియేషన్ నిబంధనల ప్రకారం అభ్యంతరం లేని జోన్‌లో స్థలం కేటాయించాలని అధికారులకు సూచించారు.

వరంగల్ ఎయిర్‌పోర్టును పునరుద్ధరించాలి

వరంగల్ ఎయిర్‌పోర్టు పునరుద్ధరణకు తగిన చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. పాడైన పాత రన్‌వేలను కొత్తగా నిర్మించటంతోపాటు అక్కడి నుంచి కమర్షియల్ ఆపరేషన్స్ నిర్వహించేందుకు సాధ్యాసాధ్యాలు పరిశీలించాలని సూచించారు. అడ్డంకులేమైనా ఉంటే పరిష్కరించాలని స్పష్టం చేశారు. కొత్తగూడెం, భద్రాచలం పరిసర ప్రాంతాలు కూడా ఎయిర్‌పోర్టు ఏర్పాటుకు అనువుగా ఉంటాయని, అక్కడున్న అవకాశాలను పరిశీలించి ఎయిర్ పోర్టు అథారిటీతో సంప్రదింపులు జరపాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీఎస్ శాంతికుమారి, ఆర్అండ్‌బీ శాఖ ముఖ్యకార్యదర్శి శ్రీనివాసరాజు, ఎన్ఆర్ఎస్సీ డిప్యూటీ డైరెక్టర్ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బీసీ బిల్లుపై అవిశ్రాంత పోరాటం

- **బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ ఆర్ కృష్ణయ్య**

హైదరాబాద్, ఫిబ్రవరి 7 (నమస్తే తెలంగాణ): పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టేవరకు ఉద్యమం ఆపేది లేదని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య తెలిపారు. కేంద్రం తక్షణమే స్పందించి విద్య, ఉద్యోగ, రాజకీయ, ఆర్థిక రంగాల్లో జనాభా ప్రకారం బీసీలకు వాటా కల్పించాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో జరిగిన సమావేశంలో ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ.. పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టి చట్ట సభల్లో బీసీలకు 50 శాతం రిజవేషన్లు కల్పించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం త్వరలో చేపట్టబోయే జన గణనలో బీసీ గణన కూడా చేపట్టాలని, పంచాయతీరాజ్ సంస్థలో బీసీ రిజర్వేషన్లను 34 శాతం నుంచి 52 శాతానికి పెంచాలని, ఈ రిజర్వేషన్లకు రాజ్యాంగ భద్రత కల్పించాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ మాదిరిగా బీసీలకు సామాజిక రక్షణ, భద్రత కల్పించడానికి 'బీసీ యాక్టు'ను తీసుకురావాలని కోరారు. బీసీల విద్య, ఉద్యోగ రిజర్వేషన్లపై క్రీమిలేయర్‌ను తొలగించాలని చెప్పారు. కేంద్రంలో, రాష్ట్రంలో విద్య, ఉద్యోగ రిజర్వేషన్లను బీసీల జనాభా ప్రకారం 27 శాతం నుంచి 56 శాతానికి పెంచాలని సూచించారు. జాతీయ స్థాయిలో బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నేతలు మల్లు రవి, వీ హనుమంతరావు, బీసీ నాయకులు గుజ్జ కృష్ణ, భరత్ కుమార్, లాల్ కృష్ణ, రాజ్ కుమార్, పితాని ప్రసాద్, రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

5200 కోట్లతో పరిశ్రమల శాఖ బడ్జెట్ ప్రతిపాదన

హైదరాబాద్, ఫిబ్రవరి 7(నమస్తే తెలంగాణ): 2024-25 రాష్ట్ర వార్షిక బడ్జెట్‌లో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు రూ.5200 కోట్లు కేటాయించాలని ఆ శాఖ ప్రభుత్వానికి ప్రతిపాదించింది. కేసీఆర్ ప్రభుత్వం పరిశ్రమలను ప్రోత్సహించేందుకు టీఎస్ ఐపాస్ చట్టాన్ని ప్రవేశపెట్టడంతోపాటు పెద్ద ఎత్తున రాయితీలు కల్పించింది. ఆయా రాయితీలను మరింతగా పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తున్నది. ఎంఎస్ఎంఈలు ఏర్పాటు చేసుకునే ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ప్రస్తుతం ఇస్తున్న రాయితీలను మరింత పెంచాలని ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయించినట్టు అధికారవర్గాల సమాచారం.

ఆన్‌లైన్‌లోకి 'హరిత' లెక్కలు

- **వెచ్చించే ప్రతి రూపాయికీ పక్కాగా లెక్క**
- **హరితనిధిపై సమీక్షా సమావేశంలో అటవీ, పర్యావరణశాఖ మంత్రి కొండా సురేఖ**

హైదరాబాద్, ఫిబ్రవరి 7 (నమస్తే తెలంగాణ): వివిధ వర్గాల నుంచి విరాళాల రూపంలో వస్తున్న హరిత నిధికి సంబంధించిన ప్రతి రూపాయికి పక్కా లెక్కలు ఉండాలని, పూర్తి పారదర్శకత, జవాబుదారీతనంతో పనులు చేపట్టాలని అటవీ, పర్యావరణ శాఖల మంత్రి కొండా సురేఖ ఆదేశించారు. కేటాయింపులు, ఖర్చుల లెక్కల వివరాలు ఆన్‌లైన్‌లో ప్రజలకు అందుబాటులోకి తేవాలని అధికారులకు సూచించారు. హరితనిధి విరాళాలు, వ్యయంపై బుధవారం సచివాలయంలో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇప్పటి దాకా హరిత నిధికి వచ్చిన విరాళాలు, అయిన ఖర్చు వివరాలను అటవీ సంరక్షణ ప్రధాన అధికారి (పీసీసీఎఫ్, హెచ్ఓఎఫ్ఎఫ్) ఆర్ఎం డోబ్రియల్ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. 2021లో మొదలైన హరిత నిధి ద్వారా ఇప్పటి వరకు రూ.69.21 కోట్లు జమ అయినట్టు చెప్పారు. ఇందులో రూ.43 కోట్ల మేరకు పనులు మంజూరు అయ్యాయని, రూ.29.39 కోట్లు విడుదల కాగా, 18.72 కోట్ల పనులు పూర్తి అయ్యాయని తెలిపారు. వివిధ జిల్లాల్లో ఏర్పాటైన నర్సరీలు, జరుగుతున్న పనుల నాణ్యతను పరిశీలించి తనకు నివేదిక ఇవ్వాలని అటవీ, పర్యావరణశాఖ ముఖ్య కార్యదర్శి వాణీప్రసాద్‌కు మంత్రి సూచించారు. పనుల ఆడిట్ నివేదికలను కూడా పరిశీలించాలని తెలిపారు. సమావేశంలో పీసీసీఎఫ్ (హరితహారం) సువర్ణ, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మేడారంలో బంగారం సమర్పణకు ఆన్‌లైన్ సేవలు

మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరకు వెళ్లలేని భక్తులు తమ నిలువెత్తు బంగారాన్ని (బెల్లం) అమ్మవారి గద్దెల వద్ద సమర్పించేందుకు వీలుగా ప్రభుత్వం ఆన్‌లైన్ సేవలను అందుబాటులోకి తెచ్చింది. బుధవారం దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఈ సేవలను ప్రారంభించారు. మీసేవ వెబ్‌సైట్‌లో ముందుగా తన మనుమడు కొండా మురళీకృష్ణ పేరున నమోదు చేసి, బరువు ప్రకారం డబ్బు చెల్లించి అమ్మవారి గద్దెల వద్ద బంగారాన్ని సమర్పించే సౌకర్యాన్ని మంత్రి పొందారు. మీసేవ (ఆన్‌లైన్, ఆఫ్‌లైన్), టీయాప్ ఫోలియో (ఆన్‌లైన్), తపాలా శాఖ (ఆఫ్‌లైన్) ద్వారా భక్తులు తమ బరువును అనుసరించి నిర్ణీత డబ్బు చెల్లించి ఆయా సేవలను బుక్ చేసుకోవచ్చని మంత్రి వివరించారు. రాష్ట్రంలోని దాదాపు 5 వేల మీసేవ సెంటర్లు, దేశంలోని దాదాపు 1.5 లక్షల పోస్టల్ కేంద్రాలు (తెలంగాణలో 6 వేల కేంద్రాలు) ఈ సేవలను అందించనున్నాయి. బంగారం సమర్పణతోపాటు, అమ్మవారి ప్రసాదం కావాలనుకునే వారు కూడా ఆయా కేంద్రాల ద్వారా డబ్బు చెల్లిస్తే పోస్టల్, కొరియర్ ద్వారా వారికి ప్రసాదాన్ని అందించే అవకాశం ఉన్నది. దేవాదాయ శాఖ సంవత్సరం పొడవునా ఈ బంగారం సమర్పణ సేవలను అందిస్తున్నది. కార్యక్రమంలో దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్‌కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

స్కూల్ వ్యాన్‌ను ఢీకొట్టిన భట్టి కాన్వాయ్ వాహనం

త్రుటిలో తప్పిన పెనుప్రమాదం.. విద్యార్థులు సేఫ్

వనస్థలిపురం, ఫిబ్రవరి 7: ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కాన్వాయ్‌లోని ఓ వాహనం స్కూల్ వ్యాన్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. బుధవారం వనస్థలిపురం నుంచి ఎల్బీనగర్ వైపు విద్యార్థులతో వెళ్తున్న మ